రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం

1. వార్సా ఒప్పందాన్ని ఏర్పాటు చేసిన దేశం ____.
2. అమెరికా అధ్యక్ష పదవిని రెండుసార్లు చేపట్టిన మొదటి అమెరికన్ ____.
3. అరబ్బులకు, ____ కు మధ్య ఏర్పడిన సమస్యే పాలస్తీనా సమస్య.
4. జావా, సుమత్రా అనే ఇండోనేషియా దేశాలు ____ చెందిన వలస రాజ్యాలు
5. రెండో ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల పక్షాన సైన్యం సుప్రీం కమాండర్‌గా వ్యవహరించింది ___
6. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అలీనదేశాలు ____ దేశాలుగా ఏర్పడ్డాయి.
7. కాంగో దేశం____ సంవత్సరంలో స్వాతంత్ర్య పొందింది.
8. సూయజ్ కాలువను జాతీయం చేసినట్లుగా ప్రకటించిన వ్యక్తి ____.
9. NATO అంటే ____ .
10. మార్షల్ ప్రణాళికకు ప్రతిచర్యగా ____ప్రణాళికను ప్రారంభించారు.
11. బ్రస్సెల్స్ సంధి జరిగిన సంవత్సరం ____ .
12. మాల్తోవ్ రష్యా ____ మంత్రి.
13. రెండు విరుద్ధ కూటాలు ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించడమే ____ యుద్ధం.
14. గ్రీస్, టర్కీలకు సైనిక, ఆర్థిక సహాయం అందించడా నికి సంబంధించిన ప్రతిపాదన ____ సిద్ధాంతం.
15. ట్రూమన్ సిద్ధాంతానికి పొడిగింపే ____ ప్రణాళిక.
16. రష్యా ప్రభావాన్ని నివారించడానికి పశ్చిమ యూరప్ దేశాలు ____ సంధిని చేసుకున్నాయి.
17. సోవియట్ కూటమికి వ్యతిరేకంగా ఏర్పాటైన రక్షణాత్మక వ్యవస్థ ____.
18. నాటో కూటమికి వ్యతిరేకంగా ఏర్పడిన సంధి ____.
19. 1955లో నిర్వహించిన ఆసియా – ఆఫ్రికా సదస్సును ____ సదస్సుగా కూడా పిలుస్తారు.
20. వియత్నాం స్వాతంత్ర్యానికి కృషి చేసిన వ్యక్తి ____.
21. తటస్థ విదేశీ విధానంపై మొగ్గు చూపిన యుగోస్లే వియా రాజనీతిజ్ఞుడు ____.
22. 'స్టాలిన్' మృతదేహాన్ని ____ పక్క నుంచి తీయించి కృశ్చేవ్ మరోచోట ఖననం చేయించాడు.
23. 'ఎ స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్' రచయిత ____.
24. మావో ____ రచనల పట్ల ఆకర్షితుడయ్యాడు.
25. మావో ____ ను నిర్వహించాడు.

జవాబులు

1. రష్యా; 2. ఎఫ్.డి. రూజ్‌వెల్ట్; 3. యూదుల; 4. డచ్‌కు; 5. ఐసెన్‌హోవర్; 6. మూడోప్రపంచ; 7. 1960; 8. నాసర్; 9. North Atlantic Treaty Organization; 10. మాల్తోవ్; 11. 1948; 12. విదేశాంగ; 13. ప్రచ్ఛన్న; 14. ట్రూమన్; 15. మార్షల్; 16. బ్రస్సెల్స్; 17. నాటోకూటమి; 18. వార్సాసంధి; 19. బాండుంగ్; 20. హొచిమిన్హ్; 21. మార్షల్ టిటో; 22.లెనిన్; 23. మావో-ట్సే-టుంగ్; 24. కార్ల్‌మార్క్స్; 25. చారిత్రాత్మక లాంగ్ మార్చ్.

ముఖ్య ప్రశ్నలు

4 మార్కులు

1. ప్రపంచ శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్రను అంచనా వేయండి?
2. నిరాయుధీకరణ ఉద్యమానికి సంబంధించిన సమస్యలేమిటి?

2 మార్కులు

1. మాల్తోవ్ ప్రణాళిక గురించి తెలపండి?
2. క్యూబా సంక్షోభం గురించి తెలపండి?
3. బాండుంగ్ సదస్సు గురించి రాయండి?
4. అలీన విధానం గురించి రాయండి?

1 మార్కు

1. ప్రచ్ఛన్న యుద్ధం అంటే ఏమిటి?
2. NATO ను విస్తరించండి?
3. ట్రూమన్ సిద్ధాంతం అంటే ఏమిటి?